# శ్రీ శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్ - 2014(లెవల్-1)

**నిర్వహణ: ELA - ఎలా? ( ఎమర్జింగ్ లెర్నర్స్ అసోసియేషన్- పెద్ద దోర్నాల)**

**తేది: 14-12-2014 స్థలము: ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెద్ద దోర్నాల**

---

## కనీస సాధారణ పరిజ్ఞానం

01. భారత జాతీయ గేయమును రచించినది

ఎ) బంకిం చంద్ర ఛటర్జీ
బి) శంకరం బాడి సుందరాచారి
సి) రవీంద్రనాథ్ ఠాగూర్
డి) మహమ్మద్ ఇక్బాల్

02. ఆపరేషన్ చేసే డాక్టర్లు ...... రంగు గల వస్త్రాలు ధరిస్తారు.

ఎ) తెలుపు బి) ఆకుపచ్చ
సి) నలుపు డి) నీలము

03. ప్రేమకు చిహ్నముగా దీనిని భావిస్తారు.

ఎ) ఛార్మినార్ బి) కుతుబ్ మీనార్
సి) తాజ్ మహల్ డి) స్టాట్యూ ఆఫ్ లిబర్టీ

04. క్రింది వానిలో పక్షి కానిది.

ఎ) గబ్బిలము బి) నిప్పు కోడి
సి) బాతు డి) పెంగ్విన్

05. కొత్తిమీర మొక్క నుండి లభించేవి.

ఎ) లవంగాలు బి) మిరియాలు
సి) ఆవాలు డి) ధనియాలు

06. పురి విప్పి నాట్యం చేసే నెమలి చాలా అందంగా ఉంటుంది. అందమైన నెమలి ...........

ఎ) ఆడ నెమలి బి) మగ నెమలి
సి) చెప్పలేము డి) ఏదీ కాదు

07. రూపాయి నాణెం పై ఉండే బొమ్మ ఏ మొక్కకు సంబంధించినది.

ఎ) గోధుమ బి) జొన్న
సి) వరి డి) సజ్జ

08. ఒక ప్లాస్టిక్ బుట్టలో 6 ఎర్రని ఆపిల్ పండ్లు మరియు 12 నారింజ పండ్లు కలవు. అయితే చీకటి సమయంలో ఆ బుట్ట ఏ రంగులో కనబడును?

ఎ) అసలు కనబడదు
బి) ఇటుక ఎరుపు రంగు
సి) నారింజ రంగు
డి) పసుపు పచ్చ రంగు

09. కార్యక్రమములు:

1. ఝండాకు వందనం చేయాలి
2. ఝండాను ఆవిష్కరించాలి
3. ఝండా గీతమును ఆలపించాలి
4. ప్రతిజ్ఞ చేయాలి.

జాతీయ ఝండా ఎగుర వేయునపుడు అనుసరించ వలసిన క్రమము:

ఎ) 2-1-3-4 బి) 2-3-1-4
సి) 4-2-1-3 డి) 3-2-1-4

10. బాల కార్మికులకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వ అదికారులకు తెలియజేయుటకు టోల్ ఫ్రీ నెంబరు




ఎ) 104 బి) 1100
సి) 1098 డి) 1503

## జిల్లాలు, రాష్ట్రాలు, దేశాల సమాచారం

11. అతి పొడవైన దేశము

ఎ) చిలీ　　బి) బ్రెజిల్
సి) రష్యా　　డి) భారత్

12. క్రింది వానిలో భారత దేశపు జాతీయ ఝండా.

ఎ) 
బి) 
సి) 
డి) 

13. భారత దేశపు జాతీయ క్రీడ

ఎ) క్రికెట్　　బి) ఫుట్‌బాల్
సి) కబడ్డీ　　డి) హాకీ

14. అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజధాని నగరము.

ఎ) లండన్　　బి) వాషింగ్టన్ డి.సి.
సి) న్యూయార్క్　　డి) బెర్లిన్

15. కృష్ణా జిల్లా ముఖ్య పట్టణము

ఎ) మచిలీ పట్నం　　బి) గుడివాడ
సి) విజయవాడ　　డి) గన్నవరం

16. ప్రస్తుత రష్యా అధ్యక్షుడు

ఎ) 
బి) 
సి) 
డి) 

17. జనాభా సంఖ్యలో ప్రపంచంలో పెద్ద దేశాల అవరోహణ క్రమము

ఎ) భారత్, చైనా, అమెరికా, ఇండోనేషియా
బి) భారత్, చైనా, ఇండోనేషియా,అమెరికా
సి) చైనా, భారత్, అమెరికా, ఇండోనేషియా
డి) చైనా, భారత్, ఇండోనేషియా,అమెరికా

18. ఇంగ్లాండ్ దేశపు కరెన్సీ

ఎ) డాలర్　　బి) ఫ్రాంక్
సి) యూరో　　డి) పౌండ్ స్టెర్లింగ్

19. సూర్యుడు ఉదయించు దేశము

ఎ) అమెరికా　　బి) జపాన్
సి) నార్వే　　డి) కెనడా

20.  ఈ చిత్రం లోని వ్యక్తి

ఎ) భారత మానవ వనరుల మంత్రిత్వ శాఖా మంత్రి
బి) ప్రఖ్యాత పాప్ గాయని
సి) పర్యావరణ వేత్త
డి) ప్రఖ్యాత తెలుగు నవలా రచయిత్రి

## లాజికల్ రీజనింగ్

21. ఈ క్రింది శ్రేణిలో వచ్చే తదుపరి సంఖ్య

2, 6, 24, 120, ..........

ఎ) 600　　బి) 720
సి) 684　　డి) 784

22. భిన్నమైన దానిని ఎంపిక చేయుము.

ఎ) గడియారం - కీ　　బి) బల్బు - ఫిలమెంట్
సి) కారు - ఇంజన్　　డి) మనిషి - తెలివి

23. వెంకట్, శ్రీను, శిరీష, రజనిలు క్యారమ్స్ ఆట ఆడుతున్నారు. వెంకట్ ఎదురుగా శిరీష ఉన్నది. రజనికి ఎడమవైపు శిరీష ఉన్నది. వెంకట్‌కు ఎడమవైపు ఉన్నది ఎవరు?

ఎ) శ్రీను　　బి) శిరీష
సి) రజని　　డి) చెప్పలేము

24. ఒక కోడ్ భాషలో EGG = 19, PEN = 35, CAT = 24 అయిన PAGE = ........


ఎ) 29　　బి) 37
సి) 27　　డి) 34

25. A,B లు భార్యా భర్తలు.  X,Y లు సోదరులు. X అనే వ్యక్తి  A యొక్క కుమారుడు. అయిన B అనే వ్యక్తి  Y కు ఏమగును?

ఎ) తల్లి  బి) తండ్రి

సి) సోదరుడు  డి) దత్తాంశం సరిపోదు

26.




ఎ) 18  బి) 17

సి) 16  డి) 19

27. 2015 జనవరి 26 వ తేదిన ఏ వారము?

ఎ) సోమవారము  బి) శుక్రవారము



సి) శనివారము  డి) ఆదివారము



28. 3 గంటల సమయములో గడియారములో రెండు ముళ్ళ మధ్య కోణము

ఎ) అల్ప కోణము  బి) అధిక కోణము


సి) లంబ కోణము  డి) సరళ కోణము

29. వాక్యము, పదము, అక్షరము -- వీటి మధ్య సంబంధాన్ని సూచించే వృత్త సముదాయము.

ఎ)   బి) 

సి)   డి) 

30.




పై పటము నుండి గ్రామీణ విద్యావంతులు అయి ఉండి మరియు ఓటర్లు కాని వారు ఎందరు?

ఎ) 7  బి) 6

సి) 4  డి) 2

## వేగ గణితము

31. $454 + 3246 + 3296 + 24 =$ ..........

ఎ) 11286  బి) 40986

సి) 13482  డి) 7020

32. $45 + 26 \div 13 - 4 \times 2 =$ ......................

ఎ) 84  బి) 89

సి) 102  డి) 39

33. $1+\sqrt{5+\sqrt{13+\sqrt{7+\sqrt{4}}}} =$ ..................

ఎ) 6  బి) 5

సి) 4  డి) 9

34. $2^{2^3} =$ ............

ఎ) 64  బి) 256

సి) 512  డి) 1024

35. $[102 + 2\{30 - 4(32 - 13)\}] =$ ...........

ఎ) 314  బి) 10

సి) 194  డి) 334

36. $1 + 3 + 5 + 7 + 9 + \ldots\ldots\ldots + 29 = ?$

ఎ) 256  బి) 289

సి) 225  డి) 324

37. $1 - \frac{1}{1-\frac{1}{1-\frac{1}{2}}} =$ ..................

ఎ) 0  బి) 2

సి) $-\frac{1}{2}$  డి) $\frac{3}{2}$

38. $\frac{128 X 405 X 288}{256 X 200 X 432} =$ ..................

ఎ) $\frac{27}{40}$  బి) $\frac{54}{40}$

సి) $\frac{127}{80}$  డి) $\frac{54}{35}$

39. $\frac{0.2 X 0.8 X 0.15}{0.6 X 0.9 X 0.5} =$ ..................

ఎ) 0.2  బి) 0.02

సి) 0.002  డి) 2.0

40. 1221 X 1221 X 1221 = …………………..

ఎ) 1824791826 బి) 1821807702
సి) 1823299764 డి) 1820316861

## పర్యావరణ పరిజ్ఞానం

41. క్రింది వానిలో వేగంగా పరిగెత్తగలిగేది.

ఎ) కుందేలు బి) గాడిద
సి) కంచర గాడిద డి) గుర్రం

42. మెడ త్రిప్పకుండా వెనక భాగమును చూడగలిగేది

ఎ) కుందేలు బి) చిలుక
సి) చిలుక & కుందేలు డి) గుడ్లగూబ

43. ఆంధ్రప్రదేశ్‌లో వీటి అమ్మకాలు మరియు వాడకాలను నిషేధించినారు.

ఎ) గుట్కా బి) సిగరెట్
సి) చుట్టలు డి) వైన్

44. ప్రపంచంలో కార్బన్ డై ఆక్సైడ్‌ను అధికంగా విడుదల చేయు దేశము

ఎ) బ్రిటన్ బి) భారత్
సి) చైనా డి) ఈజిప్ట్

45. ప్రపంచ వ్యాప్తంగా మొట్టమొదటి సారి పర్యావరణ దినోత్సవాన్ని ఏ సంవత్సరంలో జరుపుకున్నారు?

ఎ) 1994 బి) 1993
సి) 1973 డి) 1991

46. అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవము

ఎ) సెప్టెంబర్ 16 బి) అక్టోబర్ 2
సి) మార్చి 8 డి) జూన్ 5

47. పర్యావరణ పరిరక్షణ నిమిత్తం దోర్నాల గణపతి వద్ద గల ఫారెస్ట్ చెక్ పోస్టు వద్ద లైట్ వెహికిల్స్ (ఫోర్ వీలర్స్) కు కేటాయించిన టోల్ ఫీ రుసుము

ఎ) 10 రూపాయలు బి) 15 రూపాయలు
సి) 20 రూపాయలు డి) 5 రూపాయలు

48. జీవవైవిధ్య పార్కు లేని పట్టణము

ఎ) విశాఖపట్నం బి) హైదరాబాద్
సి) గుంటూరు డి) వరంగల్

49. పర్యావరణ రంగంలో నోబెల్ బహుమతి పొందిన ఆఫ్రికన్ మహిళ

ఎ) మేధా పాట్కర్ బి) వంగరి మథయీ
సి) షబానా ఆజ్మీ డి) మలాలా యూసఫ్ జాయ్

50. పర్యావరణ శాస్త్ర పితామహుడు

ఎ) నెల్సన్ మండేలా బి) ఛార్లెస్ డార్విన్
సి) వంగరి మథయీ డి) రెక్స్

## సాధారణ పరిజ్ఞానం

51. ఇటీవల నోబెల్ శాంతి బహుమతిని పొందిన భారతీయ వ్యక్తి

ఎ) నరేంద్ర మోదీ బి) సి.ఎన్. ఆర్. రావు
సి) కైలాష్ సత్యార్థి డి) వెంకట్రామన్ రామచంద్రన్

52. గోల్కొండ కోటను మొదట నిర్మించినది

ఎ) మొఘలులు బి) కుతుబ్‌షాహిలు
సి) కాకతీయులు డి) సూర్ వంశస్థులు

53. ఎండాకాలం క్రిస్మస్ జరుపుకునే దేశం

ఎ) ఆస్ట్రేలియా బి) న్యూయార్క్
సి) ఇంగ్లాండ్ డి) ఇటలీ

54. జనగణమన ........ ను మొట్టమొదట 1911 డిసెంబర్ 27 న ఏ నగరంలో జరిగిన సదస్సులో ఆలపించారు?

ఎ) ముంబై బి) పాట్నా
సి) లాహోర్ డి) కోల్‌కతా

55. భారతదేశపు రాష్ట్రపతిగా పనిచేసిన ప్రసిద్ధ తెలుగు వ్యక్తి

ఎ) మర్రి చెన్నారెడ్డి బి) పి.వి.నరసింహారావు
సి) నీలం సంజీవ రెడ్డి డి) ఎన్.టి.రామారావు

56. ఇండియన్ నయాగారా అని ఏ జలపాతానికి పేరు

ఎ) జోగ్ బి) యన్నా
సి) వాంట్ రాంగ్ డి) చిత్రకోట

57. పురుషులతో పాటుగా స్త్రీలు కూడా మసీదులలో ప్రార్థనలు చేసుకోడానికి అనుమతించిన తొలి రాష్ట్రం

ఎ) మేఘాలయ బి) నాగాలాండ్
సి) పంజాబ్ డి) తెలంగాణ

58. ప్రస్తుత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్

ఎ) కస్తూరి రంగన్ బి) రఘురామ్ రాజన్
సి) రంగ రాజన్ డి) దువ్వూరి సుబ్బారావు

59. తెలంగాణ రాష్ట్ర పుష్పము

ఎ) కలువ బి) తంగేడు
సి) ఉమ్మెత్త డి) చామంతి

60. పెద్దదోర్నాల పోస్టాఫీస్ పిన్ కోడ్ నెంబరు

ఎ) 523331 బి) 523332
సి) 523316 డి) 523321

## ఆంగ్ల వ్యాకరణ పరిజ్ఞానం

61. She washed my clothes

– This sentence is in the following tense

ఎ) Simple present tense
బి) Present perfect tense
సి) Simple past tense
డి) Past perfect tense

62. Choose the correct sentence

ఎ) I goes to school every day
బి) I go to school every day
సి) I am going to school every day
డి) I went to school every day

63. In punctuation the symbol **:** indicates

ఎ) Slash బి) Hyphen
సి) Colon డి) Semicolon

64. Degrees of the word “bad”

ఎ) bad – badder - baddest
బి) bad – bad - bad
సి) bad – worse - worst
డి) bad – more bad – most bad

65. Govind completed his work quickly.

– identify the adverb in this sentence.

ఎ) his బి) completed
సి) quickly డి) work

66. This is the “subscription” used in writing letters

ఎ) Dear sir
బి) Yours lovingly
సి) Thanking you
డి) Hello

67. To avoid noise in class room the teacher said, “Keep ………………….”
(To make silence)

ఎ) Quite బి) Quiet
సి) Kite డి) Quit

68. Choose the wrong sentence

ఎ) The book is on the cot
బి) The book is under the table
సి) The book is in the box
డి) The book is to the paper

69. …………. Honesty is the best policy.

(Choose the correct article)

ఎ) a బి) an
సి) the డి) no article

70. ”Besides” - means

ఎ) by the side off బి) compared with
సి) not related to డి) in addition to

## క్రీడలు మరియు సినిమా పరిజ్ఞానం

71. 2014 అర్జున అవార్డుకు ఎంపికైన భారతీయ క్రికెటర్

ఎ) మహేంద్ర సింగ్ ధోని
బి) రాయుడు అంబటి
సి) రవిచంద్రన్ అశ్విన్
డి) విరాట్ కోహ్లి

72. భారత హాకీటీమ్ ప్రస్తుత కెప్టెన్

ఎ) మంజిత్ సింగ్ బి) రామన్ దీప్ సింగ్
సి) రణ్ బీర్ సింగ్ డి) సర్దార్ సింగ్

73. ఇటీవల చైనా సూపర్ లీగ్ టైటిల్ గెలిచిన భారతీయ షట్లర్

ఎ) గుత్తా జ్వాలా బి) సింధు.పి.వి.
సి) సైనా నెహ్వాల్ డి) సానియా మీర్జా

74. ఇండియా లో అతి పెద్ద క్రికెట్ స్టేడియం

ఎ) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం (కోల్‌కతా)
బి) చిన్న స్వామి స్టేడియం (బెంగళూరు)
సి) వాంఖడే స్టేడియం (ముంబై)
డి) గ్వాలియర్ స్టేడియం(గ్వాలియర్)

75. వాలీబాల్ టీం నందు ఆటగాళ్ళ సంఖ్య(ఆడేవారు)

ఎ) 6 బి) 7
సి) 9 డి) 5

76. బాహుబలి - చలన చిత్ర సంగీత దర్శకుడు

ఎ) దేవిశ్రీ ప్రసాద్ బి) మణిశర్మ
సి) ఎస్.ఎస్.థమన్ డి) ఎం.ఎం.కీరవాణి

77. 2013 సైమా అవార్డ్స్ (SIIMA) ఉత్తమ నటుడు అవార్డు పొందినది

ఎ) రజనీకాంత్ (రోబో)
బి) పవన్ కళ్యాణ్ (గబ్బర్ సింగ్)
సి) మహేష్‌బాబు (సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు)
డి) ప్రభాస్ (మిర్చి)

78. భారతరత్న అందుకున్న ప్లే బ్యాక్ సింగర్(ఫిమేల్)

ఎ) లతా మంగేష్కర్ బి) ఎం.ఎస్.సుబ్బలక్ష్మి
సి) ఎల్.ఆర్.ఈశ్వరి డి) పి.సుశీల

79. మర్యాద రామన్న సినిమాలో ప్రతినాయకుని పాత్ర పోషించిన వ్యక్తి

ఎ) ముఖేష్ ఋషి బి) నాగినీడు
సి) జయ ప్రకాష్ రెడ్డి డి) సోను సూద్

80. అత్తారింటికి దారేది - సినిమా నందు అత్త పాత్ర పోషించినది

ఎ) సంగీత బి) రేఖ
సి) కాజోల్ డి) నదియా

## కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాలు

81. జన్ ధన్ యోజన - పథకాన్ని ప్రారంభించిన తేది

ఎ) 15 ఆగష్టు 2014 బి) 1 నవంబర్ 2014
సి) 28 ఆగష్టు 2014 డి) 2 సెప్టెంబర్ 2014

82. సంసద్ ఆదర్శ్ గ్రామ యోజనకు ఎంపికయిన తెలుగు గ్రామము

ఎ) దేవరకొండ బి) కడియం
సి) నిర్మల్ డి) గంగదేవి పల్లి

83. రైతులకు సలహాలు సూచనలు అందించే కిసాన్ కాల్ సెంటర్ నెంబర్

ఎ) 1503 బి) 1551
సి) 1100 డి) 139

84. ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతిపై పోరాడడానికి ఉపయుక్తమయిన ప్రభుత్వ చట్టం

ఎ) ద్రవ్య వినిమయ చట్టం
బి) భూసేకరణ చట్టం
సి) విద్యా హక్కు చట్టం
డి) సమాచార హక్కు చట్టం

85. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా ఏ జిల్లాలో ప్రారంభించారు?

ఎ) చిత్తూరు బి) అనంతపురం
సి) నెల్లూరు డి) శ్రీకాకుళం

86. డ్వాక్రా (DWCRA)- పూర్తి పేరు

ఎ) డెవలప్‌మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఇన్ రూరల్ ఏరియాస్
బి) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఇన్ రూరల్ ఏరియాస్
సి) డైరెక్టరేట్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఇన్ రూరల్ ఏరియాస్
డి) డివిజన్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఇన్ రూరల్ ఏరియాస్

87. అమ్మ హస్తం పథకం ద్వారా ఎన్ని నిత్య అవసర

వస్తువులను చౌకధరల దుకాణం ద్వారా కేవలం 18 5 రూపాయలకే అందిస్తున్నారు?

ఎ) 9 బి) 12
సి) 7 డి) 15

88. విద్యా హక్కు చట్టం అమలైన సంవత్సరం

ఎ) 2008 బి) 2009
సి) 2010 డి) 2005

89. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రంగంలో

ఆధునిక పద్ధతులను తెలియజేసేందుకు చేపట్టిన పథకం

ఎ) పొలం విద్య బి) రైతు బాట
సి) రైతు బంధు డి) పొలం బడి

90. 500 మంది దళితులు నివసిస్తున్న ప్రాంతంలో

రక్షిత మంచి నీటి సౌకర్యం కల్పించే పథకం

ఎ) ఇందిర జలప్రభ
బి) అంబేద్కర్ జీవన ధార
సి) ఎన్.టి.ఆర్.సుజల స్రవంతి
డి) రాజీవ్ జల ధార

## అంకగణితము - సమస్య సాధన

91. పాఠశాలలో 525 మంది విద్యార్థులు కలరు. అందు

లో బాలురు, బాలికల నిష్పత్తి 5:2 అయిన బాలికలు ఎందరు? బాలురు ఎందరు?

ఎ) 150, 375 బి) 375, 150
సి) 225, 300 డి) 300, 225

92. 8 మంది గల కుటుంబానికి 20 రోజులకు సరిపడే

ఆహారం విలువ 240 రూపాయలు. అయిన 12 మంది గల కుటుంబానికి 15 రోజులకు సరిపడే ఆహారం విలువ ఎంత?

ఎ) 65 బి) 120
సి) 220 డి) 200

93. ఒక జేబు రుమాలు పొడవు, వెడల్పులు

40సెం.మీ., ,30సెం.మీ.,. అయితే 2మీ. పొడవు, 1.5మీ. ల వెడల్పు గల గుడ్డ నుండి ఎన్ని జేబు రుమాళ్ళు తయారు చేయవచ్చు?

ఎ) 32 బి) 20
సి) 25 డి) 40

94. 459 కి సమానమయిన రోమన్ సంఖ్య

ఎ) CCCCLIX బి) CDLIX
సి) CDXLIX డి) CDLVIIII

95. $\frac{2}{9}$ కంటే $\frac{6}{7}$ ఎంత ఎక్కువ?

ఎ) $\frac{40}{63}$ బి) $\frac{20}{63}$
సి) $\frac{31}{65}$ డి) $\frac{42}{65}$

96. పుస్తకంలో 350 పేజీలు ఉన్నాయి. భారతి అందు

లో $\frac{2}{5}$ భాగం మొదటి రోజు మరియు $\frac{1}{7}$ భాగం రెండవ రోజు చదివినది. అయిన ఇంకా ఎన్ని పేజీలు చదువ వలసి ఉన్నది?

ఎ) 180 బి) 120
సి) 190 డి) 160

97. ఒక వస్తువును 600 రూపాయలకు కొని 5% లాభానికి అమ్మితే దాని అమ్మిన వెల ఎంత?

ఎ) 605 బి) 630

సి) 660 డి) 615

98. ఏ కనిష్ట సంఖ్యను తీసి వేసిన 3030 ఖచ్చిత వర్గం అగును?

ఎ) 9 బి) 5

సి) 7 డి) 2

99. తండ్రి, కొడుకుల వయసుల నిష్పత్తి 2:1 మరియు 15 సంవత్సరాల తర్వాత వారి వయసుల నిష్పత్తి 3:2 అయితే 20 సంవత్సరాల తర్వాత తండ్రి వయస్సు ఎంత?

ఎ) 55 బి) 60

సి) 50 డి) 45

100. 75 రూపాయలకు ఎంత శాతము కలిపితే 90 రూపాయలు అవుతుంది?

ఎ) 10% బి) 15%

సి) 20% డి) 30%

contact at : eledornala2010@gmail.com
facebook : eladornala2010@gmail.com
visit at : **eladornala2010.weebly.com**

Prepared by : V.NAGA MURTHY- 9441786635
contact at : nagamurthysir@gmail.com
visit at : **nagamurthy.weebly.com**
**nagamurthysir.weebly.com**

**SPONSORS**

**Palla Siva Lalitha**

**Agricultural Extension Officer, P.Dornala**

**In the memory of Durgam Srikanth**

**(Dr. Durgam Balaji, PMP, Sri Sai Clinic , P.Dornala)**

**Shaik Shajeed Basha (Computer Basha)**

**Director, BICT-Computers ,Opp Police Station, P.Dornala**